GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్



## గురుకులాల నిర్మాణం కోసం
# రూ.75 కోట్లు మంజూరు

**టి మీడియా, జూన్ 13,హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో బీసీ గురుకుల సంస్థల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 75 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కొడంగల్ ప్రాంత అభివృద్ధి సంస్థ పరిధిలో బీసీ గురుకుల జూనియర్ కాలేజీ నిర్మాణానికి రూ. 25 కోట్లు, బీసీ గురుకుల పాఠశాల నిర్మాణం కోసం రూ. 25 కోట్లు మంజూరు చేశారు.

సంపుటి : 6 | సంచిక : 294 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 14-06-2024 | పేజీలు : 3

# ఆగస్టు 15 నాటికి 'సాగుకు గోదావరి నీళ్లు'

- డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, తుమ్మల, పొంగులేటి
- సీత రామ ప్రాజెక్టు సందర్శన










**టీ మీడియా, అశ్వాపురం,జూన్ 13:**
మంత్రులతో కలిసి సీతారామ ప్రాజెక్ట్ ను గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరిసలన చేసారు 6 గంటల పాటు సీతారామ ప్రాజెక్టు పనుల పరిశీలన కెనాల్ వెంట 63 కిలోమీటర్లు ప్రయాణం చేసిన డిప్యూటీ సీఎం, మంత్రులు ఆగస్టు 15 నాటికి ఎన్కూరు లింకు కెనాల్ ను పూర్తి చేసి లక్షా ఇరవై వేల ఎకరాలకు నీరు అందిస్తామన్నారు.
ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం గోదావరి నీళ్లను అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అమ్మగారి పల్లి వద్ద ఉన్న సీతారామ హెడ్ రెగ్యులేటరీ పనులను, అక్కడ ఉన్న వ్యూ పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను తిలకించారు. అక్కడి నుంచి సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పంప్ హౌజ్- 1 వద్దకు చేరుకొని పంప్ హౌజ్ పనులను పరిశీలించిన అనంతరం పవర్ సప్లై ను ప్రారంభించారు. ఆ తర్వాత పంపు హౌజ్ -3 వద్దకు చేరుకొని ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో సమీక్షించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇప్పటివరకు జరిగిన ప్రాజెక్టు పనులు, కొనసాగుతున్న కెనాల్స్ పనులు, భూ సేకరణ, ప్రాజెక్టు పూర్తి కావడానికి కావలసిన నిధులు, ఎదురవుతున్న సమస్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు మంత్రులకు వివరించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ కేవలం రూ. 2654 కోట్లతో పూర్తయ్యే రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను సీతారామ ప్రాజెక్టుగా రీ డిజైన్ చేసి 20 వేల కోట్ల రూపాయలకు పెంచి గత ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. దశాబ్ద పాలనలో సీతారామ ప్రాజెక్టుపై ఎనిమిది వేల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టిన గత ప్రభుత్వం ఒక్క ఎకరానికి కూడా తాగునీరు ఇవ్వలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షలు చేశామన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడానికి సమీక్షంచమన్నారు. సీతారామ ప్రాజెక్టు కు ఎన్ఎస్పిఎల్ కెనాల్ కు లింకు చేయడానికి 9 కిలోమీటర్లు ఉన్న ఎన్కూర్ లింక్ కెనాల్ ను పూర్తి చేయడానికి 72 కోట్లు రూపాయలు మంజూరి చేశామన్నారు. ఎన్నికల కోడ్ ముందు ఈ పనులను సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వైరాకు వచ్చి శంకుస్థాపన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా పంప్స్ ట్రయల్ రన్ చేయడానికి కావలసిన పవర్ సప్లై కోసం నిధులు ఇచ్చామన్నారు. పంప్స్ ట్రయల్ రన్ ప్రాసెసింగ్ కొనసాగుతుందని చెప్పారు. ఎన్కూర్ లింకు కెనాల్ ను రాజీవ్ కెనాల్ గా నామకరణం చేస్తున్నట్టు వెల్లడించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌజ్ 1, 2, 3 డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీ పనులు తొందరలోనే మొదలు పెడతామని వెల్లడించారు

### ఇరిగేషన్ సెక్టార్ ను నాశనం చేసిన కేసీఆర్: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

ప్రణాళిక లేకుండా అనాలోచితంగా ఇరిగేషన్ సెక్టార్ను గత ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రం కోలుకోలేని విధంగా ఆర్థికంగా చాలా నష్టం చేసిందని సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు దాదాపు లక్ష కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కేవలం 93000 ఎకరాల కొత్త ఆయకట్టు మాత్రమే సాగులోకి తీసుకువచ్చిందని వివరించారు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు 27 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక ఎకరం కూడా కొత్త ఆయకట్టు తీసుకురాలేదన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు 9000 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఒక ఎకరం కొత్త ఆయకట్టుకు నీరు ఇవ్వలేదన్నారు. గత బిహారీ సర్కార్ మొదలుపెట్టిన ఏ సాగునీటి ప్రాజెక్టులను 10 సంవత్సరాల పాలనలో పూర్తి చేయలేని అసమర్థత ప్రభుత్వమని విమర్శించారు.
కొత్తగూడెం పినపాక భద్రాచలం నియోజకవర్గం హామీ ఇచ్చారు తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో సాగునీరు ఇవ్వడానికి ఇరిగేషన్ శాఖ ప్రణాళికను తయారు చేసుకొని ముందుకు పోతున్నదని వివరించారు. 2000 కోట్లతో పూర్తయి రాజీవ్ సాగర్ ను సరైన కారణం లేకుండా రీ డిజైన్ చేసి 20 వేల కోట్ల రూపాయలకు గత ప్రభుత్వం పెంచడం వెనుక ఆంతర్యం ఏంటో ప్రజలకు అర్థం చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం గోదావరి నది జలాలను ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తీసుకొచ్చి సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రీడిజన్ పేరిట తప్పుడు నిర్ణయం తీసుకొని రాష్ట్రానికి హార్దిక భారం మోపినప్పటికీ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు సీతారామ ప్రాజెక్టు పూర్తి కావడానికి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కేంద్ర పర్యావరణ శాఖలో ఉన్న స్ట్రీలను తొలగించి పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదిక పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు రైతులకు మేలు జరిగే విధంగా భారీ మధ్య చిన్న తరహా సాగునీటి పెండింగ్ ప్రాజెక్టును ఖమ్మం జిల్లాలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారు మరియు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సంబశివరావు పాల్గొన్నారు.

# ఇక ప్రజాపాలన

### తిరుమలతోనే ప్రక్షాళన ప్రారంభం
### ఏపీ సీఎం చంద్రబాబు



**టి మీడియా, జూన్ 13,తిరుమల:**
రాష్ట్రంలో ప్రజా పాలన మొదలైందని, తిరుమల నుండే ప్రక్షాళన ప్రారంభమైందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం సాధించి బుధవారం చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వెంటనే తిరుమల తిరుపతికి కుటుంబ సమేతంగా వచ్చిన సీఎం చంద్రబాబు..గురువారం తెల్లవారుజామున శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన అక్కడే ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో చంద్రబాబు మాట్లాడుతూ.. తమది దేశ చరిత్రలోనే చరిత్రత్మక విజయమని.. 93 శాతం స్ట్రైక్ రేటుతో అధికారంలోకి వచ్చామని.. ఈ క్రమంలోనే శ్రీవారికి మొక్కులు చెల్లించుకున్నానని బాబు తెలిపారు. అలాగే గతంలో అలిపిరిలో తనపై జరిగిన దాడిలో నన్ను వెంకటేశ్వర స్వామి బతికించారని గుర్తు చేసుకున్నారు. ఏ పని చేసినా వెంకన్న సంకల్పంతోనే చేస్తానని..తాను రాష్ట్రానికి ఇంకా ఏదో చేయాల్సి ఉంది కాబట్టే ఆ రోజు నన్ను దేవుడు కాపాడారని అన్నారు. ఏపీ రాష్ట్రం మొత్తం శ్రీవారి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు. అలాగే ప్రస్తుతం రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో సంపద సృష్టించడం ఎంత ముఖ్యమో ఆ సంపద పేదవారికి వెళ్లడం కూడా అంతే ముఖ్యమని సీఎం అన్నారు. గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్రానికి అపార నష్టం జరిగిందని.. దానిని గాడిలో పెట్టి.. పేదరికం లేని రాష్ట్రంగా ఏపీని మారుస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

### శ్రీవారికి అపచారం చేస్తే శిక్ష తప్పదు

"1995లో ఉమ్మడి రాష్ట్రంలో తొలిసారి సీఎం అయినంత వరకు పాలన సచివాలయానికే పరిమితమై ఉండేది. ఆ తర్వాత ప్రక్షాళన చేశాం. సరికొత్త పాలన ప్రారంభించాం. వెంకన్న ఆశీస్సులతో ఆర్థిక సంస్కరణలు అమలు చేశాం. సంపద సృష్టించాలి.. దాన్ని పేదలకు పంచాలి. గత ఐదేళ్లు ప్రజలు భయపడిపోయారు. వారిపై అపారమైన గౌరవం ఉంది.. రుణపడి ఉన్నా. ఐదు కోట్ల మందికి ప్రతినిధిని. రాజకీయ పార్టీలు, నేతలు, మీడియా ప్రతినిధులు క్షోభ అనుభవించారు. పరదాలు, చెట్లు కొట్టడంలాంటివి ఇకపై ఉండవు. నేరస్థులను సహించేది లేదు. తిరుమలలో గంజాయి, మద్యం విచ్చలవిడిగా లభ్యమయ్యేలా చేశారు. శ్రీవారికి అపచారం చేస్తే శిక్ష తప్పదు.

### కక్ష సాధింపులు ఉండవు

ప్రజా పాలన ప్రారంభమైంది. ప్రక్షాళన తిరుమల నుంచే ప్రారంభం కావాలి. ప్రసాదాలు, తిరుమల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టితో చర్యలు తీసుకుంటాం. రాష్ట్ర ప్రజలందరికీ మంచి చేయడమే లక్ష్యం. అభివృద్ధిలో ప్రభుత్వంతో పాటు ప్రజలూ మమేకం కావాలి. నష్టపోయిన, ఇబ్బంది పడిన వర్గాలను ఆదుకోవాలి. రాజధాని అమరావతి, పోలవరం పడకేశాయి.. వాటిని పూర్తిచేయడమే లక్ష్యంగా పనిచేస్తాను. కక్ష సాధింపులు ఉండవు. తితిదేను ప్రపంచంలోనే ఉత్తమంగా తీర్చిదిద్దుతాం. ప్రపంచ వ్యాప్తంగా శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం" అని చంద్రబాబు అన్నారు.

## అన్న క్యాంటీన్ల తరహాలో..
# మహిళా శక్తి క్యాంటీన్లు

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



**టి మీడియా, జూన్ 13,హైదరాబాద్:**
'మహిళా శక్తి %-% క్యాంటీన్ సర్వీస్' లను ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. 'మహిళా శక్తి %-% క్యాంటీన్ సర్వీస్' ల ఏర్పాటుపై నేడు సచివాలయంలో సీఎస్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.రాష్ట్రంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని ప్రధాన కార్యాలయాలు, కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాలు, దేవాలయాలు, బస్టాండ్లు, పారిశ్రామిక ప్రాంతాల్లో మహిళా సంఘాల నిర్వహణలో ప్రత్యేక క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నట్టు సీఎస్ వెల్లడించారు. ఈ క్యాంటీన్ల నిర్వహణను గ్రామీణ సంఘాలకే అప్పగిస్తామని చెప్పారు. క్యాంటీన్ నిర్వహణపై ఈ సంఘాలకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు.ఇప్పటికే కేరళలో 'అన్న' క్యాంటీన్ల పేరుతో, బెంగాల్ లో 'దీదీ క రసోయ్' పేరుతో నడుస్తున్న క్యాంటీన్ల పనితీరుపై అధ్యయనం చేశామని వివరించారు. వచ్చే రెండేళ్లలో కనీసం 150 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఈ క్యాంటీన్ల పనితీరు, నిర్వహణ, వాటి ఏర్పాటుకు ఎంత స్థలం కావాలి, వాటి ఏర్పాటుకు రోడ్ మ్యాప్ తదితర అంశాలపై సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్‌ను సీఎస్ ఆదేశించారు.ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, ఆరోగ్యశాఖ కమిషనర్ కర్ణన్, దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, పర్యాటక శాఖ డైరెక్టర్ నిఖిల, టూరిజం కార్పొరేషన్ ఎండీ రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## 40 శాతం ప్రజలు మనవైపే..
# ప్రలోభాలకు లొంగొద్దు
### కేసులు పెట్టినా భయపడొద్దు
### మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

**టి మీడియా, జూన్ 13, అమరావతి :**
శాసనసభలో నోరు కట్టడి చేసే అవకాశం ఉంది. శాసనమండలిలోనైనా గట్టిగా ప్రభావం చూపాలని వైసీపీ ఎమ్మెల్సీలకు ఆపార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.. ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దని.. కేసులు పెట్టినా భయపడొద్దు.. అంటూ సూచించారు. గురువారం వైఎస్ జగన్ వైసీపీ ఎమ్మెల్సీలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ..

మిగతా 3 లో

టీ - మీడియా (డిజిటల్)

8వ వార్షికోత్సవ స్పెషల్ ఆఫర్

2X5 సైడ్ యాడ్ వారంలో మూడు రోజులు/
వారంలో ఒక రోజు చొప్పనమూడు వారాలు
దినపత్రికలో ప్రచురణకు కేవలం
రూ. 2,000/-లు మాత్రమే (1+2 స్కీమ్)

T MEDIA
8 YEARS Anniversary Celebration

ప్రపంచంలో ఎక్కడ ఉన్నవారు అయిన చూసే అవకాశం


GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook

పూర్తి వివరాలకు : 8919719365, 9182978241,7382990365

# లోయలో పడిన వ్యాన్

- ముగ్గురు దుర్మరణం

**టి మీడియా, జూన్ 13,పాడేరు :**



అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధి పాడేరు దరి ఘాట్ రోడ్ లో హెయిర్ పిన్ బెండు 12 వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెదబయలు మండలంలో మంగళవారం రాత్రి మోదకొండమ్మ అమ్మవారు జాతర ఈవెంట్ చేసుకొని తిరిగి హెవీ లోడ్ తో వస్తున్న పెద్ద వ్యాను అదుపుతప్పి లోయలో పడింది. బుధవారం సాయంత్రం జరిగిన ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 8 మంది తీవ్ర గాయాల పాలయ్యారు. దీంట్లో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉందని ఇప్పుడు స్థానికులు సమాచారం. అచ్యుతాపురం ప్రాంతానికి చెందిన ఎస్ ఎస్ వి ఈవెంట్స్, సౌండ్స్ అండ్ లైటింగ్ వారి ఆధ్వర్యంలో పెదబయలు మండలంలో మోద కొండమ్మ అమ్మవారి మహోత్సవాలు జరిగాయి. మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు ఈ సాంస్కృతిక కార్యక్రమాలు జరగగా బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆ ఈవెంట్ స్టేజ్ , సౌండ్ , లైటింగ్ మొత్తం విప్పుకొని ఈవెంట్ నిర్వాహకుడు తన సిబ్బందితో వ్యాన్ లో ఈ సరుకును తరలిస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. ఈ సంఘటనలో హరి(19), లక్ష్మణ్(21), అశోక్ కుమార్(21) లు అక్కడికక్కడే మృతి చెందారు. అదే వ్యాన్ లో ప్రయాణిస్తున్న మరో ఎనిమిది మంది తీవ్ర గాయాల పాలయ్యారు. దీంట్లో రవి , ఏసు, పవన్, గణేష్, మోహన్, నితిన్, రోహిత్ లు ఉన్నారు . వీరికి చేతులు, కాళ్లు , నడుము తదితర భాగాలు విరిగిపోయినట్లు తెలుస్తోంది. వీరందరినీ అత్యవసర చికిత్స నిమిత్తం హుటాహుటిన కేజీహెచ్ కు తరలించారు. మృతులు ముగ్గురికి పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ మృతులు, క్షతగాత్రులు అందరూ అచ్యుతాపురం పరిసర ప్రాంతాలకు చెందిన వారిని పోలీసులు తెలిపారు. వ్యాను బ్రేకులు ఫెయిల్ అవడం కారణంగా జరిగినట్లుగా భావిస్తున్న ఈ సంఘటనపై పాడేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పదేళ్ల పాలనలో అంతా అస్తవ్యస్థం

- ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుందాం
- సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, జూన్ 13, వనపర్తి బ్యూరో :**



గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పట్టణాలు, పల్లెలు, ప్రభుత్వ పాలన మొత్తంగా హస్తవ్యస్తంగా మారిందని నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో మనందరం సమిష్టి సహాయ సహకారాలతో ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటూ వెళ్దామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. పనులు చేసిన కాంట్రాక్టర్లకు కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా ఒక్కొక్కటిగా అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని ఆయన పేర్కొన్నారు. మహిళా సంఘాల బలోపేతాన్ని దృష్టిలో ఉంచుకొని పాఠశాలల విద్యార్థులకు దుస్తువులను అందించే అవకాశం కల్పించిందని ఆయన పేర్కొన్నారు. ఏదేమైనా పార్టీలకతీతంగా అందరం కలిసి ముందుకెళ్తే నియోజకవర్గ అభివృద్ధి అతి త్వరలో సాధిస్తామని ఆయన పేర్కొన్నారు. మండలంలోని ఎంపీటీసీలకు ప్రజాప్రతిలకు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మండల అధికారులు నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి

**టి మీడియా, జూన్ 13,ఢిల్లీ:**



శాస్త్రి భవన్‌లో బొగ్గు, గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు కిషన్ రెడ్డి. అంతకుముందు తెలంగాణ భవన్‌లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అలాగే కుటుంబ సమేతంగా తెలంగాణ భవన్‌లోని పలు ఆలయాల్లో ప్రత్యే పూజలు చేశారు. అనంతరం బంగ్లా సాహిబ్ గురుద్వారాను దర్శించుకోనున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. తెలంగాణ భవన్ బయట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి వందనం సమర్పించారు. ఆ తర్వాత.. అమరవీరుల స్తూపం వద్దకు వెళ్లికూడా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్?తో పాటు పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. సికింద్రాబాద్ నుంచి వరుసగా గెలుపొందుతున్న బీజేపీ కీలక నేత, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కార్ కీలక శాఖలను కేటాయిస్తూ వచ్చింది. ముందు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న ఆయనకు గత ఎన్నికల్లో ఎంపీగా గెలిచినందుకు కేంద్ర సాంస్కృతిక శాఖను అప్పగించింది. ఈసారి అత్యంత కీలకమైన కేంద్ర బొగ్గు, గనుల శాఖను కేటాయించడంతో తెలుగు రాష్ట్రాలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని పలువురు భావిస్తున్నారు.

# విద్యార్థులకు నోట్ పంపిణీ చేసిన ఎంపీటీసీ

**టీ మీడియా, జూన్ 13,జిన్నారం:**



మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఎంపీటీసీ లావణ్య నరేష్ స్థానిక నాయకులతో కలిసి పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.. జిన్నారం స్థానిక ఎంపిటిసి లావణ్య నరేష్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఏమాత్రం వెనక్కి పోకుండా మౌలిక సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలు ఈ సంవత్సరం అందుబాటులోకి వచ్చాయని జిన్నారం ఎంపీటీసీ తెలిపారు. ప్రతి ఒక్కరు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని నాణ్యతమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. నేటి తరంలో డిజిటల్ టెక్నాలజీ రూపంలో ప్రభుత్వ పాఠశాలలో రావడం చాలా సంతోషకరమని ఇలాంటి టెక్నాలజీ పరికరాలను ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయడం ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు నరేందర్ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలో తప్ప ప్రైవేట్ పాఠశాలలో నాణ్యతమైన విద్య అందించడం సాధ్యం కాదని లక్షల ఫీజులతో ప్రైవేట్ పాఠశాలలతో సతమతమవుతున్న ఈ రోజుల్లో నూతన హంగులతో అధనాపిక టెక్నాలజీతో సైన్స్ ల్యాబ్ మెటీరియల్ తో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మన ప్రభుత్వ పాఠశాలలు విద్యను అందించడం సంతోషకరమని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి పిల్లల భవిష్యత్తుకు తోడ్పడాలని తల్లిదండ్రులను వేడుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే దేశంలో ఉన్న ఐఏఎస్ ఐపీఎస్లు అలా అనేకమంది మేధావులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని విద్యావంతులు అధికారులు రాజకీయ నాయకులుగా ఎదిగారని గుర్తు చేశారు. కాబట్టి ప్రభుత్వం కోట్ల రూపాయలు చర్చించి ప్రభుత్వ పాఠశాలలకు అభివృద్ధితోపాటు అనేక టెక్నాలజీతో అందుబాటులోకి తీసుకొస్తున్నారని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్ జిన్నారం మండల యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శంకరయ్య. కోటేష్ గౌడ్ పల్నాటి భాస్కర్ ప్రదీప్ గౌడ్. ఎర్రవల్లి ప్రవీణ్ గోకర్ వెంకటేష్ బాల్ రెడ్డి మేదరి కృష్ణ తౌర్రి యాదగిరి విష్ణు మూర్తి. పుట్టి సురేష్ పుట్టి మహేష్ అశోక్ యాదవ్ నాగారం యాదగిరి ఉపాధ్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

## డయాబెటిస్ క్యాన్సర్ వారికి మందులు ఉచితంగా ఇవ్వాలి

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ జయచంద్ర మోహన్

**టీ మీడియా, జూన్ 13, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా వైద్యాధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ ఆధ్వర్యంలో జిల్లా ఎన్సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రామచంద్ర రావు జిల్లా పరిధిలోని వీపనగండ్ల, పానగల్, కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన అందరూ ఏఎన్ఎం లకు ఎం ఎల్ హెచ్ పి లకు సూపర్వైజర్లకు డాటా ఎంట్రీ ఆపరేటర్లకు అసంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్ గురించి రీ ఓరియంటేషన్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందులో జిల్లాలోని 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరి ఆరోగ్య సమాచారం సేకరించి వారి ఆబాకార్డ్ జనరేట్ చేసి వారిని స్క్రీనింగ్ చేసి హైపర్ టెన్షన్ డయాబెటిస్ క్యాన్సర్ కేసులను గుర్తించి వారికి ప్రతినెల ఫాలోఅప్ చేసి మందులు ఉచితంగా ఇవ్వాలని ఆదేశించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్, కొండ అశోక్, జిల్లా ఎన్సిడి డాటా ఎంట్రీ ఆపరేటర్ సహకరించడం జరిగింది.

## అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులను చేర్పించాలి

**టీ మీడియా, జూన్ 13, మహానంది:**



అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులను వారి తల్లిదండ్రులు చేర్పించాలని డిపిఈపి ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాసులు, అంగన్వాడి సిబ్బంది నారాయణమ్మ, ఉపాధ్యాయులు జరీనా, శాంతి, సుజాత పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, 2,4,5 అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని, వారికి అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం, బాలామృతం ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ఐదేళ్లు దాటిన చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది మహేశ్వరమ్మ, షాహిన్ సుల్తానా, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## గుంతల రోడ్డుతో వాహనదారులు ఇక్కట్లు

- అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాలి

**టీ మీడియా, జూన్ 13, మహానంది:**





మహానంది మండలం గాజులపల్లె మెట్ట లోని గాజులపల్లె -నంద్యాల జాతీయ రహదారిలో రోడ్డు గుంతల మయంగా మరి ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయని వాహనదారులు వాపోతున్నారు. ప్రతినిత్యం వాహనాలు వేల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. వర్షాల కారణంగా గుంతలలో వర్షపు నీరు నిండిపోయి, కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, వాహనదారులు ప్రజలు వాపోతున్నారు. రహదారుల భవనాల శాఖ వారు స్పందించి, గుంతల రోడ్డుకు మరమ్మత్తులు చేపించాలని కోరుతున్నారు.

## సి ఎస్ ఆర్ నిధుల సీసీ రోడ్లకు శంకుస్థాపన

**టీ మీడియా,జోన్ 13, పఠాన్ చెర్వు :**



నియోజకవర్గం గుమ్మడిదల మండల కేంద్రంలో సిఎస్ఆర్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి జడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు , సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, ఎంపీటీసీ పద్మ కొండల్ రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, మొగులయ్య మద్దుల బాల్రెడ్డి దేవేందర్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు యాదవ్ , తుడుం రవి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్

**టి మీడియా, జూన్ 13,ఢిల్లీ:**



కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ కుమార్.. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లోని హోంశాఖ కార్యాలయంలో బండి సంజయ్ బాధ్యతలు చేపట్టారు. భద్రతా కారణాల రీత్యా కార్యకర్తల అట్టహాసం, నాయకుల సందడి లేకుండానే ఛార్జ్ తీసుకున్నారు. జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామీజీ సమక్షంలో హోం మంత్రిత్వ శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు ఫైళ్లపై సంతకాలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో దేశ భద్రత కోసం పనిచేసేందుకు అహర్నిశలు కృషిచేస్తానని బండి సంజయ్ పేర్కొన్నారు. కాగా.. బండి సంజయ్ కుమార్.. 2019లో తొలిసారిగా కరీంనగర్ నుంచి ఎంపీగా గెలిచారు. తరువాత భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ వ్యాప్తంగా పార్టీ విస్తరణకు చర్యలు తీసుకున్నారు. 2020 మార్చి 11 నుంచి 2023 జులై 3వ వరకు రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో పార్టీకి సేవలందించారు. ప్రస్తుతం జాతీయ ప్రధాన కార్యదర్శిగా పని చేస్తూ.. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రెండోసారి ఎంపీగా గెలిచారు. దీంతో కేంద్ర సహాయ మంత్రి పదవి దక్కించుకున్నారు.

## అపురూపం..అర్థ శతాబ్ది ఉత్సవం

- పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**టీ మీడియా,జూన్,13, గోదావరిఖని ప్రతినిధి:**




ఉద్యోగరీత్యా ఎక్కడెక్కడో స్థిర పడినవారు 50 సంవత్సరాల తర్వాత ఒక్కచోట కలుసుకున్నారు. ఏరా!..ఒరేయ్!.. నువ్వేనా!..బాగున్నావా!.. అంటూ ఒకరినొకరు బాల్య మిత్రులను పలకరించున్నారు. తమ పూర్వ పాఠశాలను సందర్శించారు. నాటి తరగతి గదులు తిరుగుతూ తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనుభవాలను పంచుకున్నారు. ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. ఈ అపురూప ఘట్టానికి స్థానిక మార్కండేయ కాలనీలోని రాజలక్ష్మి గార్డెన్స్ వేదికయ్యింది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1974-75 విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 50 సంవత్సరాల తర్వాత గురువారం మళ్లీ కలుసుకున్నారు. తమ గురువులు గోవర్ధన్, రాజ కొమురయ్యలను ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బుద్ధ వనం ప్రాజెక్ట్ మాజీ స్పెషల్ ఆఫీసర్ మల్లెపల్లి లక్ష్మయ్య, పులి మోహన్, బాలకృష్ణ, పెండెం సారయ్య, ఆకుల శంకర్, మాజీ డిఎస్పి రవీందర్, ప్రముఖ న్యాయవాది బల్మూరి అమరేందర్ రావు, చంద్రశేఖర్, మాజీ మేయర్ జాలి రాజమణి, బీమ్ సేన్, కుమార స్వామి, రాజ్ కుమార్, నారాయణ, సాంబయ్య, కనకయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కాగా చంద్రపాల్, చిలుముల శంకర్, మేజిక్ రాజా ప్రదర్శించిన హాస్యవల్లరి, గేయాలు అందరినీ అలరించాయి.

## యడియూరప్పపై అరెస్ట్ వారెంట్ జారీ

**టీ మీడియా, జూన్ 13, బెంగళూరు :**



కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బిజెపి నేత బి.ఎస్. యడియూరప్పపై పోక్సో కోర్టు గురువారం అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. సహాయం కోరుతూ తన తల్లితో పాటు వచ్చిన 17 ఏళ్ల బాలికపై యడియూరప్ప లైంగిక వేధింపులకు పాల్పడినట్లు మార్చి 14 కేసు నమోదైన సంగతి తెలిసిందే. అరెస్ట్ వారెంట్ జారీ చేయడంతో .. ఈ కేసును విచారిస్తున్న సిఐడి బిజెపి నేతను అరెస్ట్ చేసే అవకాశం ఉంది. ఆయన ఢిల్లీలో ఉన్నట్లు యడియూరప్ప కార్యాలయం సమాచారమిచ్చింది. ఈ కేసులో బాధితురాలి రిట్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన కర్ణాటక హైకోర్టు ఇప్పటివరకు నిందితుడిని ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించింది. జూన్ 12న విచారణకు హాజరుకావాలని సిఐడి సమన్లు జారీ చేసింది. అయితే తాను జూన్ 17న విచారణకు హాజరవుతానని యడియూరప్ప సమాధానమిచ్చారు. దీంతో అరెస్ట్ వారెంట్ జారీ చేయాల్సిందిగా సిఐడి బెంగళూరు ఫాస్ట్ ట్రాక్ కోర్టు 1ని ఆశ్రయించింది. కోర్టు గురువారం సాయంత్రం నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్‌ను జారీ చేసింది.

## సీఎంను కలిసేందుకు క్యూ కట్టిన ఐఏఎస్, ఐపీఎస్‌లు

**టీ మీడియా, జూన్ 13,అమరావతి:**



ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు క్యూ కట్టారు. గత ప్రభుత్వ హయాంలో వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్న అజరు జైన్, శ్రీలక్ష్మి, పీఎస్ఆర్ ఆంజనేయులు, సునీల్ కుమార్, కేవీవీ సత్యనారాయణ తదితరులు.. చంద్రబాబు రాగానే సచివాయలం మొదటి బ్లాక్ వద్దకు పరుగులు పెట్టారు. గతంలో ఆయనకు వ్యతిరేకంగా అజరు జైన్.. సీఐడీకి స్టేట్‌మెంట్ ఇచ్చారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా కుట్రలు పన్నిన నాటి ప్రభుత్వానికి పీఎస్ఆర్ ఆంజనేయులు పూర్తి స్థాయిలో సహకరించారనే అభియోగాలు ఉన్నాయి. జగన్, సీఎంవో అధికారులతో కుమ్మక్కై పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని శ్రీలక్ష్మిపై ఆరోపణలున్నాయి. ఆర్థికశాఖలో భారీగా అవకతవకలకు పాల్పడ్డారని కేవీవీ సత్యనారాయణపై అభియోగాలున్నాయి. కాసేపట్లో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో సీఎం సమావేశం కానున్నారు.

## బాలికపై చిరుత పులి దాడి

- తోటి కూలీలు కేకలు వేయడంతో పారిపోయిన చిరుత
- ప్రాణాలతో బయటపడ్డ బాలిక

**టీ మీడియా, జూన్ 13, మహానంది:**





నంద్యాల గిద్దలూరు నల్లమల ఘాట్ రోడ్ లోని చలమ వద్ద 12 ఏళ్ల బాలిక పాండే పై చిరుత దాడి చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. చత్తీస్ ఘడ్ కు చెందిన కూలీల కుటుంబాలు, చలమ రైల్వే స్టేషన్ సమీపంలో, రైల్వే పనులు చేస్తుండగా ఒక్కసారిగా బాలిక పాండే పై దాడి చేసిందని, తోటి కూలీలు తెలిపారు. కూలీలందరూ కేకలు వేయడంతో, చిరుత పులి సమీపంలోని అడవి ప్రాంతంలోకి పారిపోయిందన్నారు. వెంటనే వారు అక్కడి రైల్వే అధికారులకు సమాచారం అందించారు. గాయపడిన బాలికను రైల్వే అధికారులు, చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.

## సింగరేణి ఆణిముత్యం సిరిసెట్టి సాయిలత

**టీ మీడియా, జూన్13, గోదావరిఖని ప్రతినిధి:**



కోల్ ఇండియా స్థాయి2023-24 మహిళా విభాగం పవర్ లిఫ్టింగ్ పోటీల్లో 84 కేజీల కేటగిరి విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన సిరి శెట్టి సాయి లతను ఆర్ జీవన్ జిఎం చింతల శ్రీనివాస్ గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళ క్రీడాకారులు కూడా కోల్డ్ ఇండియా స్థాయిలో పోటీపడి మెడల్స్ సాధించడం సింగరేణికి గర్వకారణం అన్నారు. అలాగే రామగుండం ఏరియా వన్ హాస్పిటల్ నందు జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తున్న సాయిలతను తోటి సిబ్బంది కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ ఏజీఎం, పర్సనల్ సిహెచ్ లక్ష్మి నారాయణ, ఆర్ జీవన్ ఏరియా స్పోర్ట్స్, అండ్ గేమ్స్ గౌరవ కార్యదర్శి బంగారు సారంగపాణి, స్పోర్ట్స్ సూపర్వైజర్ రమేష్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ గాండ్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహానికి నివాళులర్పించిన జిల్లెల

**టీ మీడియా, జూన్ 13, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణం ఏడో వాడు కు చెందిన వార్డెన్ షరీఫ్ గుండెపోటుతో మరణించడం జరిగింది. ఈ విషయం స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి గురువారం పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. చిన్నారెడ్డి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరే రాములు యాదవ్ , కోట్ల రవి, నందిమల్ల యాదయ్య, వేనా చారి, అనీస్, దివాకర్, ప్రవీణ్ రెడ్డి, గడ్డం వినోద్,రాము, రాంబాబు, నవీన్ ,దిలీప్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన బిజెపి ఇంచార్జ్ సంధ్యారాణి

**టీ మీడియా, జూన్ 13, గోదావరిఖని ప్రతినిధి:**



పెద్దపల్లి జిల్లా ఉమ్మడి రామగుండం మండలం, లింగాపూర్ లోని మోడల్ స్కూల్ పొట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, 100% ఉత్తీర్ణత సాధించిన నేపథ్యంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయురాల్లు తార తస్నిం, సంగీతలను రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి గురువారం ఘనంగా సన్మానించి, మెమెంటోను బహుకరించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అయినప్పటికీ కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా 100% ఉత్తీర్ణత సాధించడం హర్షనీయం అని అన్నారు. ఈ ఫలితాల వల్ల ప్రజల్లో కూడా ప్రభుత్వ పాఠశాలల పైన నమ్మకం కలుగుతుందని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మీసా అనిత, హరీష్, బిజెపి కోఆర్డినేటర్ సంజీవ్, సోషల్ మీడియా కన్వీనర్ సుమంత్, రాజు ,వినయ్, నారాయణ, శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీధర్, తిరుపతి, లక్ష్మయ్య ,రాజనర్సయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి హోదాలో తిరుమలకు చంద్రబాబు

- ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు

**టి మీడియా, జూన్ 13,తిరుమల/ విజయవాడ :**
ఆంధ్రప్రదేశ్ సీఎంగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసిన తరువాత తిరుమల శ్రీవారి దర్శనానికి బయలుదేరి వెళ్లారు. నిన్న రాత్రి తిరుమలోని గాయత్రి గెస్ట్ హౌజ్ లో బస చేశారు రా చంద్రబాబుతోపాటు సతీమణి భువనేశ్వరి, నారాలోకేష్ దంపతులు దేవాన్ష్ శ్రీవారి దర్శనం చేసుకున్నారు. ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు ఏపీ సీఎం నారా చంద్రబాబుపాటు సతీమణి భువనేశ్వరి, నారాలోకేష్ దంపతులు దేవాన్ష్ శ్రీవారి దర్శనం చేసుకున్నారు.ముందుగా చంద్రబాబు కుటుంబ సభ్యులకు ఆలయ ముఖద్వారం వద్ద వేదపండితులు సదరస్వాగతం పలికారు. ప్రధానఅర్చకులు సీఎం చంద్రబాబు కుటుంబసభ్యులను ధ్వజస్తంభ మండపం నుంచి ప్రత్యేక మార్గంగుండా ఆలయంలోనికి పిలుచుకుని వెళ్లారు.ముందుగా చంద్రబాబు కుటుంబ సభ్యులకు ఆలయ ముఖద్వారం వద్ద వేదపండితులు సదరస్వాగతం పలికారు. ప్రధానఅర్చకులు సీఎం చంద్రబాబు కుటుంబసభ్యులను ధ్వజస్తంభ మండపం నుంచి ప్రత్యేక మార్గంగుండా



ఆలయంలోనికి పిలుచుకుని వెళ్లారు.తదనంతరం స్వామివారి అంతరాలయంలో కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అర్చకులు. దర్శనానంతరం స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగారు.తదనంతరం స్వామివారి అంతరాలయంలో కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అర్చకులు. దర్శనానంతరం స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగారు.రంగనాయక మండపంలో మలయప్ప స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి, స్వామివారి తీర్థప్రసాదాలతో వేదపండితుల ఆశీర్వచనం అందజేశారు. చంద్రబాబు మనవడు దేవాన్ష్ కు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు టీటీడీ అధికారులు.రంగనాయక మండపంలో మలయప్ప స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి, స్వామివారి తీర్థప్రసాదాలతో వేదపండితుల ఆశీర్వచనం అందజేశారు. చంద్రబాబు మనవడు దేవాన్ష్ కు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు టీటీడీ అధికారులు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ ఫోటోను కుటుంబసభ్యులు అందరూ కలిసి అందుకున్నారు.చివరగా స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ ఫోటోను కుటుంబసభ్యులు అందరూ కలిసి అందుకున్నారు.శ్రీవారి ఫోటోతో పాటు పద్మావతీ అమ్మవారి చిత్రపటాన్ని కూడా బహుకరించారు ఆలయ అధికారులు, అర్చకులు. అక్కడి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబసభ్యులు నేరుగా బసచేసిన గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు.శ్రీవారి ఫోటోతో పాటు పద్మావతీ అమ్మవారి చిత్రపటాన్ని కూడా బహుకరించారు ఆలయ అధికారులు, అర్చకులు. అక్కడి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబసభ్యులు నేరుగా బసచేసిన గెస్ట్ హౌస్ కు



చేరుకున్నారు.
కనకదుర్గమ్మను దర్శించుకున్న సీఎం చంద్రబాబు విజయవాడ: ఏపీ సీఎం చంద్రబాబు విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా ఇంద్రకీలాద్రికి చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. తిరుమల పర్యటన ముగించుకొని ఇంద్రకీలాద్రికి చేరుకున్న సీఎంకు దేవాదాయ శాఖ కమిషనర్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, ఆలయ ఈవో ఘన స్వాగతం పలికారు.

## నవీన్ రెడ్డి గెలుపు స్థానిక సంస్థల బలోపేతానికి మలుపు

- ఎం.ఎల్.సి ప్రమాణస్వీకారం సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, జూన్ 13, వనపర్తి బ్యూరో :**
బి.ఆర్.ఎస్ పార్టీ తరుపున స్థానిక సంస్థల ఎం.ఎల్.సిగా ఎన్నికైన నవీన్ రెడ్డి గురువారం శాసనమండలిలో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల బలోపేతం వల్లనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని అన్నారు. కష్టకాలంలో



పార్టీ గెలుపుకోసం కృషి చేసిన జడ్పిటిసి, ఎంపిటిసి , కౌన్సిలర్స్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ గెలుపులో కీలకపాత్ర పోషించిన నిరంజన్ రెడ్డిని నవీన్ రెడ్డి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రమాణ స్వీకారానికి ఎం.ఎల్. ఎ బండ్ల. కృష్ణమోహన్ రెడ్డి,ఎం. ఎల్.సి చల్లా.వెంకట్రామిరెడ్డి,మాజీ ఎం.పి రావుల.చంద్రశేఖర్ రెడ్డి,మాజీ మంత్రులుశ్రీనివాస్ గౌడ్, లక్ష్మమా రెడ్డి,మాజీ ఎం.ఎల్.ఎలు అంజయ్య యాదవ్ , ఆళ.వేంకటేశ్వర రెడ్డి,అభిలాష్ రావు పాల్గొనగా పలువురు మాజీ ఎం.ఎల్. ఎలు నవీన్ రెడ్డి ఎం.ఎల్.సి నీ అభినందించారు.

## డోలారోహణ వేడుకలలో పాల్గొన్న సింగిరెడ్డి వాసంతి

**టీ మీడియా, జూన్ 13, వనపర్తి బ్యూరో :**
బి.ఆర్.ఎస్ వనపర్తి జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.శారదా అశోక్ బావమరిది శేఖర్ పావని కూతురు తొట్లే వేడుకలు గోపాలపూర్ కె.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్స్ నందు జరిగింది.ఈ వేడుకల్లో పాల్గొన్న సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి సతీమణి వాసంతి చిన్నారిని ఆశీర్వదించారు.



## పాఠ్య పుస్తకాల పంపిణీకి బ్రేక్

- బుక్స్ వెనక్కి తీసుకోవాలని విద్యాశాఖ ఆదేశాలు

**టీ మీడియా, జూన్ 13, హైదరాబాద్:**
రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాల పంపిణీ కొత్త గందరగోళానికి దారి తీసింది. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం పాఠశాలలు పున: ప్రారంభం కావడంతో ఆయా జిల్లాల్లో అధికారులు, ఉపాధ్యాయులు 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు పాఠ్య పుస్తకాలు వాటితో పాటు వర్క్ బుక్‌లను కూడా పంపిణీ చేశారు.



ఈ క్రమంలోనే పుస్తకాల్లో ప్రచురణకు సంబంధించి కొత్త వివాదం తలెత్తింది. పుస్తకాల్లోని మొదటి పేజీలో ఉండే ముందుమాట మార్చుకుండానే విద్యాశాఖ పుస్తకాలను ముద్రించినట్లుగా ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఆ విషయం కాస్త వివాదాస్పదం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా పుస్తకాల పంపిణీని నిలిపివేసి, ఇప్పటి వరకు పంపిణీ చేసిన పుస్తకాలను కూడా వెనక్కి తీసుకోవాలని విద్యాశాఖ ఆయా జిల్లాల డీఈవోలకు సమాచారం అందజేసింది.



## గుట్కా నిల్వలపై పోలీసుల దాడులు

- రూ.3.15 లక్షల నిషేధిత పొగాకు స్వాధీనం..

**టి మీడియా, జూన్ 13, ఆదిలాబాద్ :**
నిషేధిత గుట్కా, పొగాకు మత్తు పదార్థాల అక్రమ నిల్వలపై పోలీసులు దాడులు నిర్వహించి పది కంపెనీలకు చెందిన రూ.3.15 లక్షల విలువైన పొగాకు నిర్వహణను స్వాధీనం చేసుకున్నారు. అదిలాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ లో ఒక ఇంటిని అద్దెకు తీసుకొని పొగాకు మత్తు పదార్థాలను ప్రజలకు విక్రయిస్తూ అక్రమ వ్యాపారం సాగిస్తున్నట్టు అందిన సమాచారం మేరకు పోలీసులు దాడులు జరిపారు. భారీ ఎత్తున పొగాకు సంచులను స్వాధీన పరుచుకున్నారు.అర్ధరాత్రి జరిపిన దాడుల్లో పొగాకు నిల్వల కేసులో రిక్షా కాలనీకి చెందిన షేక్ అప్సర్ ను అరెస్టు చేశామని, మరో ఇద్దరు నిందితులు అక్రమ్, మన్సూర్ (బుక్తాపూర్) పరారీలో ఉన్నట్టు డీఎస్పీ జీవన్ రెడ్డి గురువారం తెలిపారు. ఈ కేసును ఛేదించిన వారిలో రూరల్ సీఐ ఫణిధర్, ఎస్సై విష్ణువర్ధన్ ఉన్నట్టు డీఎస్పీ వివరించారు.

## గోడకూలి.. ముగ్గురు కూలీలు దుర్మరణం..

**టి మీడియా, జూన్ 13, మంచిర్యాల :**
తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ప్రహరీ గోడ కూలీ ముగ్గురు కూలీలు మృతిచెందారు. ఈ విషాదకర సంఘటన జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తా వద్ద గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఓ ఇంటి నిర్మాణం కోసం పునాది తవ్వుతుండగా ఒక్కసారిగా



కంపౌండ్ వాల్ కూలీలపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందారు.రెండు మృతదేహాలను వెలికి తీయగా.. మరో మృతదేహాన్ని వెలికితీసేందుకు ప్రయత్నిస్తున్నారు. మృతులు కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మహానందిలో బహిరంగ వేలాలు..

**టీ మీడియా, జూన్ 13, మహానంది:**
మహానంది దేవస్థానంలోని పోచ విశ్రాంతి భవనంలో గురువారం ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, నంద్యాల దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శశికుమార్ ఆద్వర్యంలో బహిరంగ వేలాలు నిర్వహించారు.వివిధ గ్రామాల్లో దేవస్థానానికి చెందిన ఎకరా 88-62 సెంట్ల భూమికి దేవస్థాన కార్యాలయం నందు, నిర్వహించిన బహిరంగ వేలం లో ఎ 75-62 సెంట్ల భూమికి వేలంపాట జరిగింది. ఈ మొత్తం భూమికి గత సంవత్సరం 1 కి రూ.



14,42,200 లు ఉండగా, ప్రస్తుతం, సం 1కి రూ. 14,32,900 ఈ వేలం పాట పాడారు.. అదేవిధంగా కరివేన బ్రాహ్మణ సత్రం ఎదురుగా, ఖాళీ స్థలం నందు మూడు సంవత్సరాల కాల పరిమితికి హెూటల్ నిర్వహించుకొనుటకు గాను గతములో నెలకి రూ 1,96,170/- లు బాడుగ ఉండగా, ప్రస్తుతం నెల కి రూ.2,01,500 లు( జీఎస్టీ కాకుండా) జి. రమణమ్మ, మహానంది వారు హెచ్చుపాట పాడారు. అదేవిధంగా పాత అల్యూ మినియం పాత్రలు కేజీకి రూ. 145 లు ప్రకారం చిన్న. ఉసేని నంద్యాల వారు హెచ్చు పాట పాడారు.అదేవిధంగా జె ఎస్ డబ్ల్యు వారు నిర్మించిన మరుగుదొడ్లు, రేపటి నుండి తేదీ 31-03-25 వరకు నిర్వాహణకు గాను, స్వప్న కుమారి, మహానంది వారు రూ. 4,50,000 హెచ్చు పాట పాడుకున్నారు.అంతేకాకుండా ఆలయంలో కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు , నవగ్రహాల వద్ద దీపాలు అమ్ముహక్కు, ఆలయ ముందు బాగాన వాహన పూజలు నిర్వహించు హక్కులకు గాను, టెండర్లు చాలా పర్యాయాలు వాయిదా పడి ఉన్నవి. గురువారం కూడా టెండర్ దారులు వేసిన మొత్తముతో ఆలయ అధికారులు విముఖతతో వుండటంతో, ఈ మూడు టెండర్లు వాయిదా పడ్డాయి. ఈ టెండర్ దారులు ఆలయ అధికారులు, కొందరికి అడిగిన మొత్తానికి టెండర్ హక్కులు ఇచ్చి, మాకు మాత్రం ఆలయ అధికారులు ఇచ్చిన మొత్తానికే పాడుకోవాలి అని అంటున్నారని వాపోయారు. ఏది ఏమైనా ఆలయ అధికారులు ఆలయ ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని, టెండర్ దారులకు నష్టం కలగకుండా టెండర్లు నిర్వహించాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు. ఈ టెండర్ల నిర్వహణలో, ఆలయ ఏఈఓలు, ఓ .వెంకటేశ్వర్లు, మధు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి.....

## 40 శాతం ప్రజలు మనవైపే..
# ప్రలోభాలకు లొంగొద్దు

- కేసులు పెట్టినా భయపడొద్దు
- మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి



**టి మీడియా, జూన్ 13, అమరావతి :**
శాసనసభలో నోరు కట్టడి చేసే అవకాశం ఉంది%ౌ% శాసనమండలిలోనైనా గట్టిగా ప్రభావం చూపాలని వైసీపీ ఎమ్మెల్సీలకు ఆపార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.. ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దని.. కేసులు పెట్టినా భయపడొద్దు.. అంటూ సూచించారు. గురువారం వైఎస్ జగన్ వైసీపీ ఎమ్మెల్సీలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీలు ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దని.. కేసులు పెట్టినా భయపడొద్దు.. అంటూ ఎమ్మెల్సీలకు సూచించారు. 40 శాతం ప్రజలు మనవైపే ఉన్నారంటూ గుర్తుచేశారు. మనం చేసిన మంచి పనులు ప్రజలకు గుర్తున్నాయి.. ఎన్నికల ఫలితాలు శకుని పాచికల మాదిరి ఉన్నాయంటూ వివరించారు. ఈవీఎంలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని జగన్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ, టీడీపీ, జనసేన హనీమూన్ నడుస్తోందని.. వారికి మరికొంత సమయం ఇచ్చి..తర్వాత పోరాడుదాం.. అంటూ ఎమ్మెల్సీలకు వివరించారు. అసెంబ్లీలో తమ నోరును కట్టడి చేసే అవకాశం ఉందని.. మండలిలో గట్టిగా పోరాడుదాం అంటూ జగన్ సూచించారు.

ఇటీవల జరిగిన జనరల్ ఎలక్షన్‌లో ఘోర ఓటమిపాలైన వైసీపీకి, శాసనమండలిలో మాత్రం 39 మంది ఎమ్మెల్సీల బలం ఉంది. త్వరలో అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీలతో జగన్ సమావేశమై పలు అంశాలపై చర్చించారు. శాసనమండలిలో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు.

ప్రధానంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతోపాటు ఇతర కీలక బిల్లులను త్వరలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన మరికొన్ని బిల్లులను కూడా ఉపసంహరించే ఛాన్స్ ఉంది. ఈ క్రమంలో శాసనసభలో బలం లేకపోయినా.. మండలిలో ఉన్న బలంతో ఆయా బిల్లుల విషయంలో ప్రభుత్వ నిర్ణయాల్ని ప్రశ్నిస్తూ ప్రతిఘటనకు అవకాశం ఉంటుంది. అలాగే అధికార పార్టీ ప్రవేశపెట్టిన బిల్లులు ఆమోదం పొందాలంటే మండలిలో తగినంత బలం ఉండాలి. ఈ క్రమంలో ప్రలోభాలకు లోనుకాకుండా ప్రజా సమస్యలపై పోరాడాలని ఎమ్మెల్సీలకు వైఎస్ జగన్ సూచించినట్లు తెలుస్తోంది.

### త్వరలో రాష్ట్ర వ్యాప్త పర్యటన..?

ఇదిలాఉంటే.. రాష్ట్ర వ్యాప్త పర్యటనకు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సిద్ధమైనట్లు చర్చ జరుగుతోంది.. టీడీపీ నేతల దాడులకు గురైన బాధితులను పరామర్శించాలని ఎమ్మెల్సీల సమావేశంలో స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల తర్వాత జరిగిన దాడులపై కేంద్రానికి, రాష్ట్రపతికి ఫిర్యాదు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం..



బాణాసంచా తయారీ కేంద్రంలో...
## భారీ పేలుడు
-ఐదుగురు మృతి

**టి మీడియా, జూన్ 13, నాగ్‌పూర్:** మహారాష్ట్రలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నాగ్‌పూర్ లోని ధామ్నాలో గల బాణాసంచా తయారీ కేంద్రంలో గురువారం మధ్యాహ్నం పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా మరో ఐదుగురు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనపై నాగ్‌పూర్ పోలీస్ కమిషనర్ రవీందర్ సింఘాల్ మాట్లాడుతూ.. పేలుడు ఘటనలో నలుగురు మహిళలు సహా మొత్తం ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



## బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు
మెగా డీఎస్సీపై తొలి సంతకం

**టీ మీడియా, జూన్ 13, వెలగపూడి:**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం 4.41 గంటలకు సచివాలయం మొదటిబ్లాక్‌లోని తన ఛాంబర్‌లో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎం హోదాలో సచివాలయానికి వచ్చిన చంద్రబాబుకు వివిధశాఖల ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు ఘన స్వాగతం పలికారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ దస్త్రంపై సీఎం మొదటి సంతకం చేశారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు ఫైల్‌పై రెండో సంతకం, సామాజిక పింఛన్లు రూ.4వేలకు పెంపు దస్త్రంపై మూడో సంతకం, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణపై నాలుగు, నైపుణ్య గణనపై ఐదో సంతకం చేశారు.





మార్కెటింగ్‌లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్
పని చేయుటకు కావలెను

టీ మీడియా లోని ప్రింట్ /ఈ పేపర్ /పెళ్లి పందిరి /ఆన్లైన్ విభాగం /ఎలక్ట్రానిక్ విభాగం ల లో (టోటల్ తెలుగు మీడియా) మార్కెటింగ్ లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్.. (30నుండి 40శాతం )కమిషన్ బేసిక్ పై పని చేయూటకు ఆసక్తి ఉన్నవారు 8500515365 కి పంపగలరు. అవసరం అయిన శిక్షణ ఇస్తాము. నెలకు కనీసం గా రు 20వేలు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.

తమ వివరాలు :

పేరు :..........................................

ప్రస్థుత నివాసం :....................చదువు :....................

సెల్ నెంబర్ :..........................................